క్లుప్తంగా

పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి



మాట్లాడుతున్న మండల కన్వీనర్ గణపతి

డుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ పార్టీ మరింత బలోపేతానికి కన్వీనర్లు, గృహసారథులు సమష్టిగా పనిచేయాలని పార్టీ మండల కన్వీనర్ గణపతి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్ నాగేశ్వరరావు, నాయకులు శ్రీరాములు, మల్లేష్, సింహాచలం,లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏటీడబ్ల్యూవో రజని

హుకుంపేట: మండలంలోని అల్లంపుట్టు ప్రభుత్వ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఏటీడబ్ల్యూవో రజని బుధవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

నాగేశ్వరరావు సేవలు మరువలేనివి



నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ

ముంచంగిపుట్టు: సుజనకోటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మండి నాగేశ్వరరావు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, మండల పార్టీ నాయకుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, నాయకుడు మూర్తి, జగబంధ తదితరులు నాగేశ్వరరావు మృత దేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ పార్టీకి నాగేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివన్నారు.

ముమ్మరంగా స్ప్రేయింగ్



స్ప్రేయింగ్ పనులను పర్యవేక్షిస్తున్న వైద్య సిబ్బంది

డుంబ్రిగుడ: పోతంగి పంచాయతీ అంత్రిగుడలో మలాథియాన్ స్ప్రేయింగ్ పనులను బుధవారం ప్రారంభించారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో బాబూరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బంది .హెల్త్‌సూపర్ వైజర్ సాంబశివరావు,హెల్త్ అసిస్టెంట్ స్వామి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ



ఆలయానికి నగదును అందజేస్తున్న సూర్యచంద్ర పడాల్

కొయ్యూరు: దుబాయ్‌లో ఉంటున్న సయ్యద్ సుల్తాన్ అడవి రాజులబాబు ఆలయ నిర్మాణానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు.దీంతో పాటు మంపలో ఇద్దరు వ్యక్తులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5వేల చొప్పున అందజేశారు.ఆయన బుధవారం గ్రామానికి చెందిన ఇంగుల సూర్యచంద్ర పడాల్‌కు సుల్తాన్ ఫోన్ పే చేశారు. దానిని నగదుగా అందజేశారు. సుల్తాన్ ఔదార్యంపై స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మంపకు చెందిన సుల్తాన్ కొన్నేళ్లుగా దుబాయ్‌లో ఉంటున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న కన్వీనర్ సంపత్‌కుమార్, వైస్ ఎంపీపీ రామన్న



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు విశ్వేశ్వరరావు



కోరాపల్లిలో కరపత్రాలు అందిస్తున్న ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



కొయ్యూరు కంఠారంలో వివరాలు తెలుసుకుంటున్న నేతలు



ఉదయ్‌భాస్కర్ కాలనీలో స్టిక్కర్లతో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకమే నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. బస్కి, ,సిర్గం, సుంకరమెట్ట,పెదలబుడు, పంచాయితీల్లో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ సంపత్‌కుమార్, వైస్ ఎంపీపీ రామన్న, కన్వీనర్లు రాధ, తిరుపతి, గణేష్, ప్రదీప్, నాయకులు నర్సింగ్, సమిర, శిరీష తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొత్తూరు, గుమ్మకోట, గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, సర్పంచ్‌లు సీతయ్య , అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: తడిగిరి పంచాయతీ, ఓల్డాలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, కన్వీనర్లు భవానిశంకర్, సర్పంచ్ సింహాచలం పాల్గొన్నారు.

జి.మాడుగుల: అరగడాపల్లి, తగ్గిమెట్ట, కోరాపల్లి, భీరం, నుర్మతి,లువ్వాసింగి,పాలమామిడి తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీటీసీ నానాజీ, సర్పంచ్ హనుమంతరావు, వైస్ సర్పంచ్ సన్యాసినాయుడు, నాయకులు నరసింహమూర్తి, కొండబాబు, వరహాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: కంఠారం సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ, వైస్ సర్పంచ్ వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని తీములబందలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ సుభద్ర, నాయకులు అరుణ్, ఎంపీటీసీ నాగమణి, వైస్ సర్పంచ్ రాజు తదితరులున్నారు.

చింతపల్లిరూరల్: గోందిపాకలు పంచాయతీ సమ్మగిరి జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్లు సత్యనారాయణరెడ్డి, గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), ధర్మరాజు, నాయకులు వీరబాబు, సునీల్ కిశోర్ రెడ్డి, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: ఏడో వార్డులోని, లక్కొండ పంచాయతీలో గొరగొమ్మిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ అక్కమ్మ, నాయకులు పావని, రాజారెడ్డి తదితరలు పాల్గొన్నారు.

ఎటపాక: తోటపల్లి, గుండాల సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు దుర్గాలక్ష్మి, సీతాలక్ష్మి, కన్వీనర్లు కన్న, నర్సింహారావు, రామకృష్ణ, నవీన్, వెంకటరమణ, కోటేశ్వరరావు తదితరులున్నారు.

వీఆర్ పురం: రేఖపల్లి పంచాయతీ పరిధి ఉమిడివరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, కన్వీనర్ కన్నారావు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో గిరిజనులకు బ్రోచర్ అందిస్తున్న ఎంపీటీసీ మోహన్‌రావు



పాడేరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు, కన్వీనర్లు

కూనవరం: ఉదయ్‌భాస్కర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, సచివాలయం కన్వీనర్ ఎలిపె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తీములబందలో కరపత్రాలు ఇస్తున్న ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ సుభద్ర తదితరులు



ఉమ్మిడివరంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న నాయకులు



కుసుమనపల్లిలో బ్రోచర్ అందజేస్తున్న కన్వీనర్లు, నాయకులు



గంగవరంలో పర్యటిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ తదితరులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జి.మాడుగుల: స్థానిక పీహెచ్‌సీని పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి బుధవారం సందిర్శంచారు. రోగుల ఓపీను ఆమె తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితిలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఇబ్బందులు, సమస్యలు తెత్తకుండా వైద్యులు తగిన చర్యలు చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా వైద్య సిబ్బంది, ప్రభుత్వ ఆస్పత్రిలను సంప్రదించాలన్నారు. ఆస్పత్రిలో బర్త్ వెయిటింగ్ రూమ్‌ను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నాయకుడు వలసయ్య తదితరలు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో గర్భిణితో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి

పంటకాలువ మరమ్మతు పనులకు చర్యలు



కాకినాడలో జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి

రాజవొమ్మంగి: వట్టిగెడ్డ రిజర్వాయర్ పంటకాలువకు, స్లూయిజ్, షట్టర్‌కు వెంటనే మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి కోరారు. కాకినాడలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు రాజవొమ్మంగి శివారు అప్పలరాజుపేట వద్ద ఉన్న వట్టిగెడ్డ రిజర్వాయర్ నిర్లక్ష్యానికి గురవడంతో ఆయకట్టు భూములకు సాగునీరందని పరిస్థితి నెలకొందన్నారు. దాదాపు 3వేల ఎకరాలకు సాగునీరందించే ఆ రిజర్వాయర్‌కు, పంటకాలువకు పూడికతీత, సర్‌ప్లస్ వియర్ తదితర మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. జడ్డంగిలో గల మడేరు ఆనకట్ట కుడిఎడమ కాలువలపై జంగిల్ క్లియరన్స్, పూడిక తీత పనులు చేయించాలని కోరారు.

పారిశుధ్య పనులు విస్తృతం

సాక్షి,పాడేరు: మినుములూరు గ్రామ సచివాలయాన్ని డీపీవో కొండలరావు బుధవారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలన్నారు. చెత్తసంపద కేంద్రం నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, గ్రామాల్లో తాగునీటి వనరులను15 రోజులకొకసారి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. ఇంటి పన్నుల వసూళ్లను నూరుశాతం పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శి చిన్ని, ఇతర సిబ్బందిని ఆదేశించారు.



రికార్డులు తనిఖీలు చేస్తున్న డీపీవో కొండలరావు

నిరాటంకంగా ఉపాధి పనులు

గూడెంకొత్తవీధి: మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా, నిరాటంకంగా పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ సుభద్ర ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

రేపు డి.వి.కోటలో 'గడప గడపకు'

మారేడుమిల్లి: డి.వి.కోట సచివాలయం పరిధిలోని దొరచింతలపాలెంలో శుక్రవారం ఉదయం జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటున్నట్టు పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

జి.మాడుగుల: మండల కేంద్రంలో ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యదర్శి పూస శ్రీనివాస్ అధ్యక్షతన నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. దళిత మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి పౌలరాజు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. శేఖర్, నాగముత్యం, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు భోజన సదుపాయం

గంగవరం : రాజవరం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు చెందిన 35 మందికి వైఎస్సార్‌సీపీ తరఫున మండల ఇన్‌ఛార్జ్ సీహెచ్.రఘునాథ్, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి బుధవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం , రాత్రి భోజన సౌకర్యం కల్పించారు.జియ్యంపాలెం సర్పంచ్ సుబ్బలక్ష్మి, ఉప సర్పంచ్ బుల్లాబ్బాయినాయకులు పాల్గొన్నారు.



వంటలు వండిస్తున్న సర్పంచ్ సుబ్బలక్ష్మి

పాఠశాల భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ అప్పారావు, తదితరులు

అనంతగిరి: మండలంలోని గుమ్మకోట పంచాయతీ కేంద్రంలో రూ.5లక్షలతో నిర్మించిన పాఠశాల తాత్కాలిక భవనాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ అప్పారావుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ నీలవేణి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం పాఠశాలలను నాడు నేడు ద్వారా తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, ఎంపీడీవో కుమార్, ఈవోపీఆర్డీ మల్లేశ్వరరావు, ఎంఈవో వెంకటరావు, ఎంపీటీసీ తౌటినాయుడు, కో ఆప్షన్ సభ్యుడు మదీనా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



గిరిజనులతో మాట్లాడుతున్న సీఐ రమేష్

మారేడుమిల్లి : నర్సాపురం, దారవాడ, గ్రామాల్లో సీఐ రమేష్ బుధవారం పర్యటించారు. రోడ్డు భద్రతల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అసాంఘిక కార్యకలపాలు నిర్వహించవద్దని సూచించారు. వాహనచోదకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్ఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి తీర్మానం

డుంబ్రిగుడ: పోతంగి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటరావు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి తదితర సమస్యల పరిష్కారానికి పాలకవర్గం తీర్మానం చేసింది. ఉప సర్పంచ్ జగ్గునాయుడు, కాంతారావు,ఈవోపీఆర్డీ విజయ్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రాజవొమ్మంగి: వెలగలపాలెం గ్రామంలో గాయత్రీదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాద వితరణ గావించారు.

ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

రాజవొమ్మంగి: అమీనాబాద్, వాతంగి, బోర్నగూడెం, ముంజవరప్పాడు, లబ్బర్తి, జడ్డంగి, చిన్నయ్యపాలెం గ్రామాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్టు ఏపీడీసీఎల్ ఏఈ సురేష్ కుమార్ బుధవారం చెప్పారు. ఇకపై ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఏఈ సురేష్‌కుమార్

గ్రామ సమస్యలపై నివేదిక అందజేయాలి

అడ్డతీగల: కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల వారీగా స్థానిక సమస్యలపై నివేదికలు తయారుచేసి అందజేయాలని ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. సచివాలయాల పరిధిలో ప్రధానంగా తాగునీటి సమస్యలు, చలివేంద్రాల ఏర్పాటు, పారిశుద్ధ్యం, కోవిడ్ వ్యాప్తి నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను రిజిస్టర్‌లలో నమోదు చేసి, ఎస్‌డీజీ ఇంటింటా సర్వే వేగవంతం చేయాలన్నారు.

25 నుంచి వాలీబాల్ టోర్నీ

హుకుంపేట: మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఈ నెల 25 నుంచి జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజింగ్ చైర్మెన్ నైని సత్తిబాబు తెలిపారు. ఆసక్తి గల టీమ్‌లు ప్రవేశ రుసుం రూ.2వేలు చెల్లించి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. విజేతలకు విన్నర్, రన్నర టీమ్‌లకు రూ.50వేలు, రూ.30వేలు, ట్రోఫీ అందిస్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 9441122779, 6302805936 సంప్రదించాలని కోరారు.

మెరుగైన బోధన అందించాలి



మండిపుట్టు పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

హుకుంపేట: గంత్తుం, మండిపుట్టు ప్రభుత్వ పాఠశాలలను జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం బుధవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్పంచ్‌లు రమేష్, పోతురాజు, వెంకట్, మేరి తదితరులున్నారు.

జీడిమామిడి జ్యూస్‌తో అదనపు ఆదాయం

గంగవరం : స్థానికంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా నెలకొల్పిన జీడిమామిడి పండు రసంతో సోడా, సిరప్ తయారీ కేంద్రాన్ని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి బుధవారం పున: ప్రారంభించారు.

కసుమరాయి గ్రామంలో టానేజర్ సంస్థ పర్యవేక్షణలో గంగవరం వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ ఈ యూనిట్ నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. పలు సాంకేతిక కారణాలతో ఏడాది కాలంగా యూనిట్ నిర్వహణ నిలచిపోయింది. జీడిమామిడి సీజన్ కారణంగా జీడిమామిడి రైతులకు జీడిమామిడి పండు అమ్మకం ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చాలని యోచనతో తిరిగి వెలుగు (ఐకేపీ) పర్యవేక్షణలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా ఈ యూనిట్‌ను తిరిగి ప్రారంభించడం జరిగిందని వెలుగు (ఐకేపీ) ఏపీఎం యు.జేమ్స్ తెలిపారు.



యూనిట్ ను ప్రారంభిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ అక్కమ్మ, నేతలు

ఈ యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ కుంజం గంగాదేవి , స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ అన్నారు. మండల మహిళా సమాఖ్యా అధ్యక్షరాలు శారపు పావని, రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు కోసూరి రాజారెడ్డి, కార్యదర్శి కృష్ణదేవ్, కోశాధికారి చోడి ప్రదీప్‌కుమార్ దొర, వెలుగు సిబ్బంది, జీడిమామిడి రైతులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్‌కు గాయం

రాజవొమ్మంగి: ఏలేశ్వరం నుంచి నర్సీపట్నం బుధవారం ఉదయం బయలుదేరిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సీటుకు ఎదురుగా గల గ్లాస్ ఫ్రేం ఊడి మీదపడటంతో డ్రైవర్ నుదిటికి గాయమైంది. గొంటువానిపాలెం గ్రామం వద్ద ఈ సంఘటన జరిగింది. రక్త కారుతుండగా కర్చీఫ్ తలకు కట్టుకొని జడ్డంగి వరకు నెమ్మదిగా వచ్చిన డ్రైవర్ అక్కడి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స పొంది, అనంతరం ప్రయాణికులను రాజవొమ్మంగి, అక్కడ నుంచి నర్సీపట్నం తరలించాడు. రిపేరులో ఉన్న బస్సు కావడంతో గోతుల కారణంగా ఇలా జరిగినట్టు ప్రయాణికులు చెప్పారు. తలకు గాయమైనప్పటికీ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చినందుకు డ్రైవర్‌ను పలువురు అభినందించారు.



గాయంతో రుమాలు కట్టుకున్న డ్రైవర్

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

రంపచోడవరం: పర్యావరణ పరిరక్షణంలో చెట్లు కీలక పాత్ర వహిస్తాయని వరాహ సంస్థ ప్రతినిధి ఎం.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. రంపచోడవరంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధునాతన పరిజ్ఞానంతో రైతులకు మేలు చేయడం వరాహ సంస్థ ముఖ్య లక్ష్యమని ఆయన చెప్పారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో ఐటీడీఏతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఆయన చెప్పారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేసేందుకు పెయిడ్ ఇంటర్న్‌షిప్ కోసం ప్రిన్సిపాల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు.



ఇంటర్న్‌షిప్ కోసం ప్రిన్సిపాల్‌తో ఒప్పందం చేసుకొంటున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

రీసర్వేతో భూ సమస్యల పరిష్కారం

జి.మాడుగుల: మండలంలో పెదలువ్వాసింగి పంచాయతీ శంకులమిద్దే గ్రామంలో బుధవారం భూ సర్వే పూర్తి కావటంతో గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ కె.అప్పలస్వామి మాట్లాడుతూ భూ సర్వేతో భూ సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయన్నారు. ఎంపీటీసీ సన్యాసిదొర, మాజీ సర్పంచ్‌లు పండుదొర, చిట్టిబాబు, సర్వేయర్ జయసింహారాజు, వీఆర్వోలు కాంతారావు, దాసు తదితరలు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పలస్వామి